**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,

**తేది : 31 జనవరి, 2023.**

**రాజధానిని, ముఖ్యమంత్రి నివాసాన్ని విశాఖకు మారుస్తాననిచేసిన ప్రకటన మోసపూరితం**

**– సిపిఐ(ఎం)**

రాజధానిని, ముఖ్యమంత్రి నివాసాన్ని వైజాగ్‌కు మారుస్తానని జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రకటన మోసపూరితం. మూడు రాజధానులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని ఉపసంహరించుకున్నారు. హైకోర్టు అమరావతి రాజధానిని అభివృద్ధి చేయాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పును ఆపాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ సుప్రీం కోర్టు తిరస్కరించింది. కేసు సుప్రీం కోర్టులో పెండింగ్ లో వుంది. ముఖ్యమంత్రి ప్రకటన కోర్టు ధిక్కరణే. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నివాసం మారినంత మాత్రాన ఒరిగేదేమీ ఉండదు. ఉత్తరాంధ్ర ప్రజలను తప్పుదారి పట్టించడానికి, రియల్ ఎస్టేట్‌లో స్పెక్యులేషన్ పెంచడానికే ఇది తోడ్పడుతుంది. ఉత్తరాంధ్రకు నిధులిచ్చి అభివృద్ధి చేయకుండా, విశాఖ ఉక్కు ను ప్రైవేట్ పరం చేస్తుంటే గుడ్లప్పగించి చూస్తూ రాజధాని పేరుతో మోసం చేయడాన్ని ఖండిస్తున్నాం.

ఇలాంటి జిమ్మిక్కులకు బదులుగా రాజధానిగా అసెంబ్లీలో వైసిపి సహా ఏకగ్రీవ ఆమోదంతో మొదలైన, ఇప్పటికే ఎంతో డబ్బు వెచ్చించిన అమరావతిని అభివృద్ధి చేయాలని సిపిఎం డిమాండు చేస్తున్నది.

**(వి. శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి